నిర్యాణము

ది. 01-05-2024 బుధవారం రోజున
మా తండ్రి గారు
అంబటి వెంకటయ్య గారు
స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
పెద్ద కర్మ : ది. 15-05-2024 బుధవారం రోజున
మా స్వగృహం వంకాయలపాటి రామయ్య గారి ఫంక్షన్ హాల్, నాగులవంచ గ్రామం,
(చింతకాని మం॥, ఖమ్మం జిల్లా) నందు జరుపబడును.
కావున తెలియజేయనైనది.



కీ॥శే॥ అంబటి వెంకటయ్య గారు
సెల్. 9441123211,9989895129

ఇట్లు.
కుమారుడు - అంబటి శాంతయ్య
మరియు కుటుంబసభ్యులు

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 15, మే 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఈవీఎంలు భద్రం




- కలెక్టర్ వీపీ గౌతమ్

**ఖమ్మం, మే 14, కెరటం న్యూస్**

లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ మిగతా 2లో..






## నామ గెలుపు ఖాయం

- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నేతలు 2లో








3లో

## ఈవీఎంలకు భారీ భద్రత..

## ఎంపిగా ఆర్ఆర్ఆర్ ఘన విజయం ఖాయం

- ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన వారికి ధన్యవాదాలు
- పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు



**కొత్తగూడెం, మే14(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఘన విజయం సాధించడం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల కో-ఆర్డినేటర్ నాగా సీతా రాములు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం విద్యానగర్‌లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో మిగతా 2లో..

# ఈవీఎంలు భద్రం

(మొదటిపేజీ తరువాయి..)

రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, అధికారులు, అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిగా ఆర్ఆర్ఆర్ ఘన విజయం ఖాయం

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి గట్టి పునాది ఉందని, ఎన్నికలు ఏవైనా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే జై కొడతారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను గాలికి వదిలేసి కుటుంబ పాలన సాగించడాన్ని గమనించిన ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని ప్రజలు గ్రహించారని తెలిపారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశ వ్యాప్తంగా అమలు జరగాలంటే కాంగ్రెస్ కు ఓటేసి రాహుల్ ను ప్రధాని చేయాలనీ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. ఏ బూత్ లో చూసినా కాంగ్రెస్ ప్రభంజనం కనిపిస్తుందన్నారు. ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి లక్షకు పైగా మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంపీ ఎన్నికల్లో అహర్నిశలు కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, టిజెఎస్ నాయకులు శివప్రసాద్, కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పౌల్, కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి దయానంద్, చీకటి కార్తీక్, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, రాము, సుందర్లాల్ కోరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు మించిన సంపద లేదు

- **రాష్ట్ర మూడో ర్యాంకర్ పాగి శశాంక్ కి ఘన సన్మానం**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** చదువుకు మించిన సంపద లేదని మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు పుతుం బాక శ్రీకృష్ణ ప్రసాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం సుబ్బారావు, గడ్డం శ్రీనివాసరావు అన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 466 మార్కులతో మూడవ ర్యాంకు సాధించిన పాగి శశాంకును ఈరోజు మధిరలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. మార్కులు, ర్యాంకులే కాకుండా చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్, మానవ సంబంధాలను పెంపొందించు కోవాలని వారు సూచించారు. శశాంక్ భవిష్యత్తులో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ మధిర స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి పాల్గొన్నారు.

# నామ గెలుపు ఖాయం




**ఖమ్మం టౌన్, కెరటంన్యూస్**

ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతమైన వారు.... విజ్ఞతతో ఆలోచి ంచి ఓటు వేశారు.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడింది... తాను మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు.ఏ గ్రామం వెళ్లినా కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి, మద్దతుగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ రోడ్డు షో సందర్భంగా కూడా భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఓటు మాత్రం సైలెంట్ గా వేశారని పేర్కొన్నారు.ఈ ఆరు నెలల కాలంలో తాగు, సాగు నీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తమకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు రేయింబవళ్లు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ మచ్చలేని నాయకుడని, అత్యధిక మెజార్టీతో నామ గెలవబోతున్నారని చెప్పారు. సామాజిక వర్గాలు, పార్టీలకతీతంగా నామ కు ఓట్లు వేశారని, ఆయన మంచి మెజార్టీతో గెలవబోతున్నారన్న నమ్మకం ఉందన్నారు.కేసీఆర్ మార్గదర్శకత్వంలో నామ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి కూడా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హరీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఉప్పల వెంకట రమణ, కూరాకుల నాగ భూషణం, బిచ్చాల తిరు మలరావు, పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు గోపాల్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పల్లపోతు ప్రసాదరావు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** మధిర పట్టణంలో మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం నందు మంగళవారం మధిర పట్టణం ఆర్యవైశ్య ప్రముఖులు, మధిర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్, మధిర సేవా సమితి అధ్యక్షులు, పల్లపోతు ప్రసాద్ రావు 20 కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్లు మందిని విక్రమార్క పళ్లబోతుల ప్రసాదరావు కు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్ల పోతు ప్రసాదరావు మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం లో మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరటం




జరిగిందన్నారు. పల్లపోతు ప్రసాద్ తో పాటు పార్టీలో జాయిన్ అయిన వారు పబ్బతి రమేష్, జంగాల మురళి, కేతేపల్లి ఉపేందర్, ఆత్మకూరు చంద్ర శేఖర్, కేతపల్లి సరోజ, మిట్టపల్లి సీతారాములు, కతరోజు రాజబ్రహ్మం, k రామారావు, k లక్ష్మణ్, నవీన్, వంశి, పి కార్తీక్, కొత్తూరు రమేష్ , ఎండి నజీర్, బింగి వసంత్ కుమార్ కే సుధాకర్ కే శ్యాంప్రసాద్ 20 కుటుంబాలు చేరటం జరిగింది. ఈ కార్యక్రమం లో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు మిర్యాల వెంకటరమణ గుప్తా, కౌన్సిలర్ కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు,ఎస్సీ సెల్ అధ్యక్షులు దార బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మక ంటి హరిబాబు, శ్రీనిధి విద్యాసం స్థల చైర్మన్ అనిల్ నెహ్రూ, పారుపల్లి విజయ్, చేకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ, టీవీ రెడ్డి, మాగం, ప్రసాద్ కోనా నరసిం హారావు, సిద్ధం శెట్టి సందీప్, ఆదిమూలం శ్రీనివాసరావు మైలవరపు చక్రి పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళలను చేరదీసిన ఆర్కె ఫౌండేషన్




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** అర్ధరాత్రి 12 గంటలకు సమయంలో ఒక మహిళ ఖమ్మం నుండివైరా వెళ్లే హైవే రోడ్డు కృష్ణాపురం దాబా ప్రక్కన సొమ్మసిల్లి పడిపోగా స్థానికుల సమాచారం మేరకు ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత సంఘటన స్థలానికి చేరుకొని సదరు మహిళ కు వైద్య చికిత్సలు అందించి రూరల్ పోలీస్ వారికి తెలియజేసి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలించడం జరిగింది. మహిళ పేరు రాములమ్మ గా తెలియజేయగా మిగతా వివరాలు ఏమి చెప్పలేకపోతున్నది దయచేసి ఈ మహిళకు సంబంధించిన వారు లేదా తెలిసినవారు ఉంటే మధిర రూరల్ పోలీసులకు గాని ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం వారికి గాని తెలియజేయగలరు. 7702649709.

# పొదెం వీరయ్యను కలిసిన నూకల రంగారావు




**కొత్తగూడెం, మే14(కెరటం ప్రతినిధి):** పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన సందర్భంగా ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ నాయకత్వన్ని సమన్వయ పరిచి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొడెం వీరయ్యకి అభినందనలు తెలిపిన పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి కుమార్, అడబాల వెంకటేశ్వరరావు, భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఇమ్మానుయేల్, సాంబయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్సీ




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దుర్మార్గపు దాడులను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో కలిసి వారు పరామర్శించారు. ప్రశాంతమైన రాజకీయాలకు చిరునామాగా ఉన్న మన ఖమ్మం జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలు ప్రోత్సహించడం సరికాదని కాంగ్రెస్ నాయకులను వారు కోరారు. ఎన్నికల సమయంలో నిన్న తిరుమలాయపాలెం మండలం మెడిదపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బండ్ల రమేష్, వీరబాబు వరిగడ్డి లు కాంగ్రెస్ పార్టీ చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కార్యకర్తలను BRS పార్టీ నేతలు పరామర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎంలకు భారీ భద్రత..

**ఖమ్మం కలెక్టరేట్, మే 14, కెరటం న్యూస్:** ఖమ్మం పార్ల మెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజ నీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్‌లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ ను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీల కులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావు పేట అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచా మని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షం లో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్డ్, స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరా లు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామ న్నారు. సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు.అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్‌లో సిసికెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూంల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం.రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా!



శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారికి, కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారికి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ "ఓట్ల సునామీ" సృష్టించిన సరికొత్త చరిత్రలో "నేను సైతం" భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కి, పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయికి, వైరా శాసనసభ్యులు శ్రీ రామదాసు నాయక్ కి, అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ %వి% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాటిస్తున్నాను.

# అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నం

- కాంగ్రెస్ కు ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, జావేద్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం కాంగ్రెస్ పార్లిమెట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని, సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమ్మద్ జావేద్ లు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. లోకసభ ఎన్నికల్లో పాల్గొని ప్రజాస్వామ్య వేడుకను విజయవంతం చేసిన అధికారులు, పోలీసు సిబ్బందికి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారికి, రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారికి, వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారికి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి గారికి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మట్టా రాగమయి గారికి, వైరా శాసనసభ్యులు శ్రీ రామదాసు నాయక్ గారికి, అశ్వారావుపేట శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారికి, కొత్తగూడెం శాసనసభ్యులు శ్రీ కూనంనేని సాంబశివరావు గారికి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ నాయకులకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ కాంగ్రెస్ కు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఖమ్మం పార్లమెంట్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నామని అందుకు సహకరించిన ఖమ్మం పార్లమెంట్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా స్వామ్య పరిరక్షణకు రాహుల్ గాంధీ చేపట్టిన జోడొ భారత్, భారత్ న్యాయ్ యాత్ర తో ప్రజలు మార్పు కోరుకున్నారని భారీ మెజారిటీతో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని పీఠంపై కూర్చోబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఐదు న్యాయాలను తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.అంతే కాకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఖచ్చితంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 15 నాటికి రుణ మాఫీ చేస్తామని అంతే కాకుండా ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఎవరూ ఊహించని మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలవబోతున్నారు

- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం
- జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** భారతదేశ దశదిశను మార్చేం దుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్య ంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రింబ వళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచే యకుండా పోలింగ్లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలు పు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలవబోతు న్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్పటికీ గుర్తుండి పోతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ కాంగ్రె స్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. వారి కి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లోకి పల్లపోతు ప్రసాదరావు

- కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు
- నందినిని కలవనున్న పల్లపోతు ప్రసాదరావు



**మధిర, కెరటం న్యూస్:** బిఆర్ఎస్ నాయకులు మధిర రామాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాద్ రావు ఈరోజు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లు నందిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. ఆర్యవైశ్య సామాజిక వర్గంతో పాటు పలు సామాజిక వర్గాల్లో మంచిపట్టున్న పల్లపోతు ప్రసాదరావు మధిర సేవా సమితిని స్థాపించి 23 ఏళ్లుగా మధిర పట్టణంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అదేవిధంగా జర్నలిస్టుగా పని చేస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు పలువురు పల్లపోతు ప్రసాద్ రావుని మధిర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు పల్లపోతు ప్రసాదరావు ఈరోజు జిల్లా కాంగ్రెస్ నాయకులు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని మర్యాదపూర్వకంగా కలవనున్నారు.